ప్రజాశక్తి

శనివారం 22 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





జూన్లో ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వచ్చే జూన్ 15వ తేదీ నాటికి బందరు ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీతో కలిసి ఆయన శుక్రవారం మచిలీపట్నం మండలం గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను పరిశీలించారు. తొలుత గిలకలదిండిలోని మత్స్యశాఖ షోరు కమ్యూనికేషన్ స్టేషన్లో హార్బర్ రేఖా చిత్రపటాన్ని, తదుపరి నిర్మాణంలో ఉన్న ఫిష్ హ్యాండ్లింగ్, ఆక్షన్ హాల్, ఐస్ ప్లాంట్, రేడియో కమ్యూనికేషన్ తదితర భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మీడియాతో మాట్లాడుతూ రూ.421 కోట్లతో 2021 మార్చిలో హార్బర్ నిర్మాణం చేపట్టినా 35 శాతంపనులు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. నిర్ణీత సమయం ముగిసినందున మళ్లీ నిర్మాణ కాలం గడువు పొడిగింపునకు, నిధుల మంజూరుకు మారిటైంబోర్డు వారు కేంద్రాన్ని కోరతారని తెలిపారు. డ్రెడ్జింగ్ పనులు కొంతమేర జరిగాయని, సముద్ర ముఖ ద్వారం డిజైన్లు ఇంకా నిర్ధారణ కాలేదని, చెన్నై ఐఐటి వారి నివేదిక అందాల్సి ఉందని చెప్పారు. ఈ నివేదిక త్వరగా తెప్పించాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు వేట నిషేధ కాలం ఉంటుందని, ఆలోగా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. 1999లో అప్పటి మంత్రి నడకుదిటి నరసింహారావు చొరవతో ఈ ప్రాంతంలో రూ.7.50 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటైందన్నారు. ఆయిల్ కంపెనీ డీప్సీ చేయడానికి, లాంగ్‌లైన్ నిర్మాణానికి స్థలాన్ని గుర్తిస్తున్నామని, ఇండస్ట్రియల్ పార్కు కోసం ఎపిఐఐసి ద్వారా 300 ఎకరాలు అప్పగించే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇకపై మెరైన్ బోర్డు సమావేశం ఇక్కడే నిర్వహిస్తామన్నారు. పర్యాటక శాఖ ద్వారా పడవల నిర్మాణంపై మత్స్యకారులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఈ పర్యటనలో మత్స్య శాఖ అధికారి నాగబాబు, మారిటైం బోర్డు కన్సల్టెన్సీ ఏపీ అర్బన్ సీనియర్ ఇం.ఇనీర్ శశికుమార్, ప్రాజెక్టు మేనేజర్ ప్రసాదరావు, తహశీల్దారు మధుసూదన్‌రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు ర వీంద్ర

అపరిష్కృతంగానే భూ సమస్యలు

- సదస్సుల్లో వచ్చిన 381 అర్జీలు ఇంకా పెండింగ్లోనే
- 22 ఏ ప్రయివేటు భూముల సమస్య యథాతథం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో కీలకమైన భూ సమస్యల చిక్కులు ఇంకా అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. ప్రభుత్వ భూముల జాబితా 22 ఏ రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేరిన ప్రయివేటు భూములకు విముక్తి లభించలేదు. డిసెంబర్ 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు కృష్ణాజిల్లాలోని 508 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారానికి 4,844 దరఖాస్తులు అందాయి. సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న 45 రోజుల్లో సంబంధిత సమస్యకు రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపుతారని ప్రభుత్వం ప్రకటించింది. భూ రికార్డుల్లో పేర్లు, భూ విస్తీర్ణంలో లోపాలకు సంబంధించి సవరణ చేశారు. వీటికి సంబంధించి 4,463 దరఖాస్తులను రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించింది. అయితే ఇంకా 331 దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. భూముల రీసర్వేకు వచ్చిన 380 దరఖాస్తుల్లో ఎనిమిది, భూముల రీ సర్వేలోపాలపై వచ్చిన 203 అర్జీల్లో 52, సరిహద్దు వివాదాలపై 682 అర్జీలకుగాను 77, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 32 అర్జీల్లో 10 పెడింగ్‌లో ఉన్నాయి.

ఇదేం పరిష్కారం

ప్రభుత్వ జాబితాలో 22 ఏలో చేరిన ప్రయివేటు భూముల సమస్య పరిష్కారానికి 268 అర్జీలు వస్తే కేవలం 27 మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వానికి నివేదిక పంపింది. అత్యధికంగా 241 పరిష్కరించినట్లు పేర్కొంది. దరఖాస్తుదారినికి ఎండార్స్‌మెంట్ పంపిన వాటిని పరిష్కారం జాబితాలో చూపారు. అయితే వాస్తవంగా క్షేత్రస్థాయిలో బాధిత రైతులకు ఊరట కలగలేదు. కోడూరు ఘటనను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. కోడూరు గ్రామం ఆర్‌ఎస్‌నంబర్ 1230, 1232, 1233లో 6.52 ఎకరాల ప్రభుత్వ భూమిని 1928లో రెవెన్యూ వేలంలో ప్రయివేటు వ్యక్తులు కొనుగోలు చేశారు. తర్వాత ఈ భూమిని 1934లో శిస్తు బకాయిలు చెల్లించని కారణంగా కోడూరు



రెవెన్యూ అధికారులు మరోసారి వేలం వేశారు. వేలంలో కొనుగోలు చేసిన వారి పేరుతో భూమిని రెవెన్యూ అధికారులు రిజిస్ట్రర్ చేశారు. ఈ భూమికి సంబంధించి 1954 ముందు, తర్వాత ప్రయివేటు వ్యక్తుల మధ్య క్రయ విక్రయ రిజిస్ట్రేషన్లు జరిగాయి. రీసెటిల్‌మెంట్ రికార్డు (ఆర్‌ఎస్‌ఆర్)లో అనాధీనం అని ఉండటంతో 2016లో రైతులకు నోటీసులు ఇవ్వకుండా, విచారణ చేయకుండానే 22 ఏ ప్రభుత్వ భూముల జాబితాలో వీటిని చేర్చారు. ఈ భూమిని 22 ఏ జాబితా నుంచి తొలగించాలని గతంలో అనేక సార్లు వినతులు సమర్పించారు. తాజాగా 2024 డిసెంబర్ 17న కోడూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేశారు. భూ రికార్డులను అధికారులకు అందించారు. అయితే ఈ భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తహశీల్దార్ కార్యాలయం నుంచి దరఖాస్తుదారునికి ఎండార్సుమెంట్ కాపీని పంపారు. సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. కోడూరు, నాగాయలంక మండలాల్లో అత్యధికంగా 30 వేల ఎకరాలకుపైగా నిషేధిత జాబితాలో రైతుల భూములు చేరాయి. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడంతో సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది.

గుణదల మెడికల్ షాపులో తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆపరేషన్ గరుడ పేరుతో డ్రగ్స్ అధికారులు శుక్రవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పలుచోట్ల అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడ గుణదల మెడికల్ షాప్‌లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఈగల్ టీమ్ ఐజీ అకే రవి కష్ణ, డ్రగ్స్ డైరెక్టర్ ఎంబిఇఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.





22-3-2025 శనివారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.23

23-03-2025 ఆదివారం

సహర్ (ఉదయం) : 4.52


వ్యూహ ప్రతివ్యూహాలు

- నేడు విఎంసి బడ్జెట్ సమావేశం
- సవరణ తీర్మానాలకు సిద్ధమైన సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ నూతన బడ్జెట్ (2025-26) సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన జరుగుతుంది. ఈ నేపథ్యంలో కౌన్సిల్‌లో అనుసరించాల్సిన వ్యూహం, చర్చించాల్సిన అంశాలపై మేయర్ భాగ్యలక్ష్మీ, కమిషనర్ ధ్యానచంద్ర ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. బడ్జెట్ అంశాలపై స్థాయి సంఘం సమావేశాన్ని మేయర్ నిర్వహించారు. ఈక్రమంలో ప్రధాన ప్రతిపక్షం టిడిపితో సిపిఎం సభ్యులు కూడా తమ తమ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, బడ్జెట్‌పై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కౌన్సిల్‌లో అనుసరించాల్సిన విధానం, ప్రధానమైన పద్దులకు సవరణల తీర్మానాలు ప్రవేశపెట్టాలని సిపిఎం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా స్థానిక కౌన్సిల్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి పరిస్థితి గతంలో కన్నా భిన్నంగా తయారైంది. 'కరవమంటే కప్పకు కోపం...విడవమంటే పాముకు కోపం' అన్నరీతిలో అధికార వైసిపి ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్ తీరుపై చర్చించేందుకు, మాట్లాడేందుకు టిడిపి సభ్యులు అంతగా సుముఖంగా లేరని తెలిసింది. ఏదైనా మాట్లాడదామంటే...డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు ప్రశ్నార్ధకంగా మారిన నేపథ్యంలో... అభివృద్ధికి, నగర ప్రజల మౌలిక వసతులకు ఆయా పద్దుల కింద నిధులు పెంచాలని, ఆ మేరకు తీర్మానించి ప్రభుత్వానికి పంపాలని మాట్లాడే సాహసం ప్రతిపక్ష టిడిపి సభ్యులు చేసే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), నగరంలోని ముగ్గురు కూటమి ఎంఎల్‌ఎలు గత ఎనిమిది మాసాల వ్యవధిలో ఏ ఒక్క కౌన్సిల్ సమావేశానికి హాజరుకాలేదు. అంతేగాక ఎంఎల్‌ఎలుగా ఎన్నికైన వెంటనే విఎంసిలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసే నిబంధన, సాంప్రదాయాన్ని సైతం ఎంపి, ఎంఎల్‌ఎలు తుంగలో తొక్కారు. అధికారులను తమ తమ కార్యాలయాలకు రప్పించుకోవడమో లేదా మొక్కుబడిగా వచ్చి విఎంసి కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి ఒకటి అర అంశాలపై చర్చించిన పరిస్థితి తప్ప.. నగరాభివృద్ధి, నిధులు వంటి అంశాలపై ఏ ఒక్క రోజూ చర్చించిన పాపాన పోలేదని స్వయాన టిడిపి సభ్యులే బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన : మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాసంక్షేమం, నగరాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అన్నారు. విఎంసిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ నగరంలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ. 40.9 కోట్లతో 47.46 కిలో మీటర్ల మేర సిసి రోడ్డు, రూ.6.80 కోట్లతో 4.33 కిలో మీటర్ల మేర బిటి రోడ్లు వేసినట్లు తెలిపారు. గాలి నాణ్యత మెరుగుదలకు 24.91 కిమీ మేర



మీడియాతో మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, చిత్రంలో దుర్గ, సత్యనారాయణ

రూ.17 కోట్ల మేర 15 ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. కొండ(మిగతా 2లో)

కేంద్ర, రాష్ట్రాల నిధులు శూన్యం : సిపిఎం నేత కాశీనాథ్

- రాబట్టడంలో వైసిపి, టిడిపి విఫలం
- జీరో ఆదాయం శోచనీయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాబట్టడంలో, ప్రజా బడ్జెట్ రూపకల్పన చేయడంలో అధికార వైసిపి పాలకపక్షం పూర్తిగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విమర్శించారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ 2025-26 బడ్జెట్లో పొందుపరిచిన పలు ప్రతిపాదిత పద్దులను పరిశీలిస్తే... కేంద్ర, రాష్ట్ర



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్, చిత్రంలో బోయి సత్యబాబు

ప్రభుత్వాల నుంచి వచ్చే (మిగతా 2లో)

యూనిట్ల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : యూనిట్ల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సాంబయ్య తెలిపారు. అన్ని వ్యాపార, సేవా రంగ సంస్థలు, పరిశ్రమల యజమానులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్వే అయిన యూనిట్లకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఫోన్ నెంబర్, పాన్, ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలతో ఈనెల 22వ తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ ఆటోనగర్‌లోని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల బ్యాంక్ రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీలు, మార్కెటింగ్ సదుపాయం పొందవచ్చని తెలిపారు. అన్ని వ్యాపార సంస్థలు, పరిశ్రమల సేవా రంగ సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఇళ్లు, స్థలాల కోసం 'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ : ఇళ్లు, ఇళ్ల స్థలాల కోసం ఈ నెల 28న జరిగే 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం 9, 14 డివిజన్లలో సిపిఎం ఆధ్వర్యాన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రూపు సమావేశాలు నిర్వహించారు. పటమటలంక బందరు కాల్వ ఒడ్డున జరిగిన గ్రూపు సమావేశంలో సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు డి.రవీంద్ర మాట్లాడుతూ అర్హులైన వారికి నగరంలో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని, రిజిస్ట్రేషన్‌తో కూడిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, నిర్మించి ఖాళీగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు వి.గురుమూర్తి, డి.వరప్రసాద్ పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీలో రవీంద్ర, గురుమూర్తి, వరప్రసాద్ తదితరులు

సమీకృత పంట కుంటల ప్రాధాన్యాన్ని చెప్పండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకత పంట కుంటలు, వివిధ పనులపైనా మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈసమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా టెన్త్ పరీక్షలు : కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

మొదటిపేజీ తరువాయి

ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

ప్రాంతాల్లో మెట్లు, ల్యాండింగ్, ట్రాంప్‌లకు రూ.2.95 కోట్లతో పనులు పూర్తయ్యాయన్నారు. 40వ డివిజన్లో వేసవిలో దాహార్తి తీర్చేందుకు 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను రూ.3.30 కోట్లతో పూర్తి చేసినట్లు చెప్పారు. 46వ డివిజన్లో 500 కిలో లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్ పనులు 90శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. రూ.8.32 కోట్లతో గద్దె వెంకట్రామయ్య నగర్ నుండి నందమూరి నగర్ వరకు 1500 కిలో లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టామని, 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్లో రూ.4 కోట్లతో 1500 కిలో లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణ పనులు 90శాతం పూర్తయ్యాయని తెలిపారు. క్రీస్తురాజుపురం కొండప్రాంతంలో రూ.4 కోట్లతో 200 కిలో లీటర్ల సామర్థ్యం గల జిఎల్‌ఎస్‌ఆర్‌ను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అమత్ పథకంలో భాగంగా రూ.83.74 కోట్లతో 18.64 కిలో మీటర్ల మేర నీటి సరఫరాకు రెహమాన్ పార్క్, గుణదల కార్మెల్ నగర్, మున్సిపల్ ఎంప్లాయిస్ లేఅవుట్లలో నాలుగు రిజర్వాయర్లు నిర్మించినట్లు చెప్పారు. 45 ఎంఎల్‌టి ఫిల్ట్రేషన్ పనులు పురోభివద్ధిలో ఉన్నాయన్నారు. 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీలో రూ.1.5 కోట్లతో 4.5 కిలోమీటర్ల పైప్‌లైన్ వేశామని, రూ.3.29 కోట్లతో 3 కిలో మీటర్ల పైపింగ్ లైన్ పనులు చేపట్టామని చెప్పారు. రూ.14.16 కోట్లతో నగరంలో మూడు నియోజకవర్గాల్లో డ్రైనేజీలు నిర్మించామని, రూ.1.9 కోట్లతో 33.54 కిలో మీటర్ల మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని, రూ.6కోట్లతో విద్యాధరపురంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నామని తెలిపారు. మధురానగర్‌లో రూ.17.4 కోట్లతో 320 మీటర్ల పొడవున రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ప్రజలకు అంకితం అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. డాగ్ కెన్నెల్స్, పిగ్ షెడ్‌లు ఏర్పాటు చేశామని, అమత్ 2.0 ఫైనాన్స్ కమిషన్లో ఇఎల్‌ఎస్‌ఆర్, డిఎల్‌ఎస్‌ఆర్ పనులు రూ.74.36 కోట్లతో 25 శాతం పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మూడు నియోజకవర్గాల్లో రూ.73 కోట్లతో పార్కులు, కెనాల్ సుందరీకరణ చేసినట్లు తెలిపారు. 12 వేల టన్నుల చెత్తను మూడు ప్రధాన కాల్వల్లో నుండి తీసినట్లు చెప్పారు. ఆస్తి పన్ను రూ.109.23 కోట్లు, ఖాళీ స్థలాల పన్ను రూ.9.80 కోట్లు, నీటి పన్ను రూ.18.46 కోట్లు, సేవేజ్ ఛార్జీలు రూ.18 కోట్లు, నీటి మీటర్ల ఛార్జీలు రూ.6.59 కోట్లు వసూలైనట్లు చెప్పారు. మొత్తం రూ.163.8 కోట్లు రెవెన్యూ ఆదాయం వచ్చిందన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో 1216 దరఖాస్తుల ద్వారా ఆదాయం రూ.56.13 కోట్లు, లేఅవుట్ రెగ్యులేషన్ కింద రూ.26.25 కోట్లు వచ్చాయని తెలిపారు. ఎన్‌టిఆర్ పెన్షన్ 67,117 మందికి రూ.28.84 కోట్లు పంపిణీ చేశామని చెప్పారు. కారుణ్య నియామకం ద్వారా 10 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, పార్కులు, షాపులు, కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, ఆడిటోరియం, కర్మల భవన్ల నుంచి రూ.19.20 కోట్లు వచ్చాయని తెలిపారు. మీడియా సమావేశంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రాల నిధులు శూన్యం

ఆదాయాలను జిరోగా చూపారని తెలిపారు. దీంతో ఖర్చులు కూడా ఉండవని స్పష్టమవుతోందన్నారు. ఇది తిరోగమన బడ్జెట్‌గా చెప్పవచ్చన్నారు. యుపిహెచ్‌సి కింద గతంలో మంజూరైన సుమారు రూ.10 కోట్లలో రూ.4 కోట్లే ఇప్పటి వరకు ఖర్చుచేశారని తెలిపారు. మిగిలిన రూ.6 కోట్లను ప్రభుత్వం నుంచి రాబట్టలేకపోయారని తెలిపారు. అలాగే రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, వక్ఫ్‌గ్రాంటు, ఎయిర్‌పోర్టు కారిడార్ అభివృద్ధి, కాపు కార్పొరేషన్ నిధులు తదితర పద్దుల కింద కూడా ఆదాయాలు జీరోగా చూపడం శోచనీయమన్నారు. ఆదాయాలు రావు... ఖర్చులు కూడా ఉండవంటే నగరాభివృద్ధి, ప్రజాసంక్షేమం అంశాలను విస్మరించడమే అవుతుందన్నారు. రెవెన్యూ ఆదాయాల రూపంలో రూ.808.32 కోట్లు, క్యాపిటల్ ఆదాయాలు రూ.454.15 కోట్లు, అలాగే రెవెన్యూ ఖర్చుల కింద రూ.705.94 కోట్లు, క్యాపిటల్ ఖర్చులు రూ.691.77 కోట్లు చూపారని పేర్కొన్నారు. 2024-25 బడ్జెట్లో రెవెన్యూ ఆదాయాలు రూ.820.90 కోట్లు, రెవెన్యూ ఖర్చులు రూ.614.60 కోట్లు, క్యాపిటల్ ఆదాయాలు రూ.501.42 కోట్లు, క్యాపిటల్ ఖర్చులు రూ.773.53 కోట్లుగా పద్దుల్లో చూపారని తెలిపారు. ఆమోదించిన 2024-25 బడ్జెట్ అంచనాల కన్నా 2025-26 బడ్జెట్ అంచనాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి దామాషా పద్ధతిలో న్యాయబద్ధంగా నగరపాలక సంస్థకు రావాల్సిన వందల కోట్ల గ్రాంట్లను రాబట్టడంలో వియంసిలో అధికారంలో ఉన్న వైసిపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి నేతలు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. క్యాపిటల్ ఖర్చులు గత బడ్జెట్ కన్నా రూ.153 కోట్లు తగ్గించారన్నారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్ కింద వియంసికి మంజూరైన రూ.461 కోట్లలో రూ.289 కోట్లు ఇప్పటికీ ఖర్చు చేయలేదన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేయలేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత బడ్జెట్ అంచనాల్లో కూడా దీని గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. రావాల్సిన రూ.289 కోట్లను క్యాపిటల్ ఆదాయాల్లో చూపకపోవడం గమనార్హమన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం వియంసికి మంజూరు చేసిన రూ.100 కోట్ల గ్రాంట్, మరో రూ.50 కోట్ల గ్రాంట్లలో ఇప్పటి వరకు ఖర్చు చేసింది కేవలం రూ.14 కోట్లు మాత్రమేనన్నారున. ఇంకా రావాల్సిన రూ.136 కోట్లలో నూతన బడ్జెట్లో రూ.60 కోట్లు మాత్రమే చూపారని, మిగిలిన రూ.76 కోట్లను క్యాపిటల్ ఆదాయాల్లో ఎందుకు చూపలేకపోయారని ప్రశ్నించారు. వియంసి దుస్థితిని చూస్తే... మున్సిపాలిటీకి ఎక్కువ...కార్పొరేషన్‌కు తక్కువ అన్న చందాన ఉందన్నారు. సిపిఎం ప్రవేశపెట్టే సవరణల తీర్మానాలను దృష్టిలో ఉంచుకొని పలు పద్దుల్లో అంచనాలను మార్పు చేయాలని కోకారు. లేకపోతే అటు కౌన్సిల్‌లోనూ, ఇటు బయటా సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు.

మినుముకు రూ. 9 వేల మద్దతు ధర ప్రకటించాలి



బంటుమిల్లిలో మాట్లాడుతున్న నాయకులు



ఉయ్యూరులో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : మినుముకు కనీస మద్దతు ధర రూ.9000 గా ప్రభుత్వం ప్రకటించాలని రైతు సంఘం జిల్లా నాయకులు కే శివనాగేంద్రం డిమాండ్ చేశారు. శుక్రవారం కాటూరు గ్రామంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మినుముకు రూ.7400 మాత్రమే మద్దతు ధర ప్రకటించిందని, ఈ ధరకు అమ్మిన రైతులకు మిగిలేది లేదని, అలాగని బహిరంగ మార్కెట్లో కూడా అదే ధరకు కొంటున్నారని ఆయన అన్నారు. జిల్లాలోని అధిక శాతం రైతులు దాళ్వా లేకపోవడం వల్ల రెండో పంటైన మినుము మీద అధికంగా పెట్టుబడి పెట్టారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న ధరకు అమ్ముకుంటే కనీస పెట్టుబడిలో సగం కూడా వచ్చే పరిస్థితి లేదని, రైతులు చాలా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. ఆరుగాలం పండించిన రైతులు,కౌలు రైతులు కాయతీత మొదలుకొని నూర్పిడి వరకు పురుగుమందుల పిచికారి నుండి లోడు ఎత్తేవరకు కూలీల ఖర్చులతో పాటు అనేకం రైతులపై భారం ఉందని, ప్రభుత్వం వెంటనే కనీసం తొమ్మిది వేలుగా మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు నాయకులు అన్నే సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : మినుములు క్వింటాను రూ.9 వేలకు కొనుగోలు చేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు వినతిపత్రం శుక్రవారం అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధి సముద్ర తీర ప్రభావం వలన అపరాలు మినుములు పంట బాగా దెబ్బతిని రైతులకు బాగా నష్టాలు వచ్చాయన్నారు. కృష్ణా జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, తమ్ము శ్రీనివాసరావు, సుంకర నాగమల్లేశ్వరరావు, గౌరిశెట్టి నరసింహారావు, జి శ్యాము, రాజు పాల్గొన్నారు.

బందరులో వ్యక్తి దారుణ హత్య



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం ఇనగుదురు పోలీస్టేషన్ పరిధిలోని వర్రె గూడెంలో శుక్రవారం రాత్రి టోపీ శీను అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు పీక కోసి దారుణ హత్య చేసినట్లు ఇనగుదురు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకుని విచారణ నిర్వహించిన పోలీసులు హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

మహిళా పోలీసుకు సత్కారం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధి కొడాలి గ్రామపంచాయతీలో మహిళా పోలీస్ గా పని చేస్తున్న ఎన్.మాధురి ఇంటి పన్నుల వసూళ్లు నూరు శాతం పూర్తి అవడానికి చేసిన కృషికిగాను పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.రూ.2,03,849లు పన్ను వసూలు చేయడం పట్ల సర్పంచ్ చలపాటి రాణి హర్షం వక్తం చేసారు. ఈ కాయక్రమం లో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వివిఎస్.నాగమణి, ఉప సర్పంచ్ తుమ్మల శంకర్రావు, పంచాయతీ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



టెన్త్ పరీక్షా కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్ష కేంద్రాన్ని మండల తహసీల్దార్ సురేశ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంవద్ద తాగునీరు, ఇతర సదుపాయలను పరిశీలించారు. వైద్యశిబిరంలో అందుబాటులో ఉన్న మందులు తదితర అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆరాతీశారు. పరీక్షల్లో ఎటువటి కాపీయింగ్ జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ను ఆదేశించారు.

గండిగుంటలో పీ-4 గ్రామసభ

ప్రజాశక్తి ఉయ్యూరు : గండిగుంటలో శుక్రవారం పీ 4 సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ 4 కార్యక్రమాన్ని దాతలు, ప్రజల భాగస్వామ్యంతో ఉగాది నుంచి ప్రారంభించ నుందన్నారు. పేద రికం లేని సమాజమే లక్ష్యంగా పీ 4 అమలు జరుగ నుందన్నారు. గ్రామంలో 2250 కుటుంబాల లను సర్వే చేసి 397 అట్టడుగు పేద కుటుంబాలు గుర్తించామన్నారు.

ఆశా వర్కర్లను క్రమబద్ధీకరించాలని వినతి




డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆశా వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనాలు 26,వేలు ఇవ్వాలని ,చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించా లని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.శర్మిష్ఠ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ కష్ణా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమారి మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ ను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని ,సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, కార్మికులాగా గుర్తించాలని డిమాండ్ చేశారు.అలాగే చట్టబద్ధమైన సౌకర్యాలుకల్పించాలన్నారు ,అదేవిధంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం, స్కీమ్ ఏర్పడి 20 సంవత్సరాలు అయినప్పటికీ కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు, అనారోగ్యాలతో చాలామంది ఆశ వర్కర్లు అర్ధాంతరంగా చనిపోయారని ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించలేదన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు కిరణ్మయి, వెంకటరమణ, కరుణ సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని క్షయ నివారణ శాఖ డాట్ ప్లస్ సూపర్ వైజర్ జి.దుర్గ ధన లక్ష్మి అన్నారు. క్షయ నివారణ శాఖ ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక స్టార్ కళాశాలలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ వ్యాధి ఒకరినుండి మరొకరికి గాలి ద్వారా వేగంగా వ్యాపిస్తుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల పైబడి దగ్గు, జ్వరంతో పాటు దగ్గినప్పుడు కళ్లెలో రక్తపు చారలు కనపడటం, ఆకలి మందగించటం బరువు తగ్గిపోవటం వంటి కొన్ని లక్షణాలు ఉండవచ్చన్నారు. క్షయ వ్యాధి లక్షణాలులో ఏఒక్కటి ఉన్న కళ్లె పరీక్షా చేయిచుకోవాలన్నారు. మచిలీపట్టణంలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు చేస్తారని, క్షయ నిర్ధారణ ఐన తరువాత ఆరు నెలలపాటు ఉచితంగా మందులు, చికిత్సా కాలంలో పోషకాహారం నిమిత్తం నెలకు వెయ్యి రూపాయలు ప్రభుత్వం వారి బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎం ఎన్. మధుసూదనరావు, ఎస్‌టిఎస్ విజయ గౌరీ, టిబి హెచ్‌వి ,కె. వి వి.ప్రసాద్ బాబు,కె ఎన్ వి, సుధకర్, ఎస్‌టిఎల్ ఎస్,రమేష్‌లు పాల్గొన్నారు.



'శ్రీజ్యోతి' పాలిటెక్నిక్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మహాలిఫ్ట్ కపెనీ ఆధ్వ ర్యంలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపిక నిర్వహిం చారు. మహాలిఫ్ట్ కంపెనీ ఎండీ వి మురళీ, జీఎం పూజిత విద్యార్థులను ఇంటర్వ్యూ చేసి ఎంపికైన వారికి తర్వలో ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తామని తెలిపారు. ఇంటర్వ్యూలకు పలువురు విద్యార్థులు హా జరుకాగా కళాశా లచైర్మన్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమా ర్, ట్రైనింగ్ అండ్ ప్లే స్మెంట్ సెల్ ఆఫీసర్ జి లక్ష్మీ ప్రతాప్, ఏఓ మురళీకష్ణ, బ్రాంచ్ విభాగ అధిపతులు అభినందించారు.



మెడికల్ షాపులపై విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం గంజాయి మాదకద్రవ్యాల నిర్మూల కోసం ఏర్పాటుచేసిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం అవనిగడ్డలోని పలు మెడికల్ షాపులపై దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఐజి రవికష్ణ నేతత్వంలో విజిలెన్స్ ఎస్పి కే నగేష్ బాబు బందం మెడికల్ షాపులలో మందులకు సంబంధించిన రికార్డులను స్టాక్ ని పరిశీలించారు. షాపు ల నిర్వాహణలో అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్, నిద్ర మాత్రలు అల్ప జ్వరం, రెస్ట్ ల్ ట్రే మాడల్ వంటి మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఐజి రవి కష్ణ మాట్లాడుతూ అవనిగడ్డలోని భార్గవ మెడికల్స్‌లో సుమారు 55 వేల రూపాయల మందులను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఇవే కాక నిషేధిత మరికొన్ని మందులను కూడా విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపై సమగ్ర నివేదికను రూపొందించి తగిన విచారణ చేపడతామని ఎన్డిపి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్పి కే నగేష్ బాబు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, డ్రగ్ ఏడి అనిల్ కుమార్, అవనిగడ్డ డిఎస్పి విద్యశ్రీ, సిఐ యువకుమార్, ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపో కార్యాలయంలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్నిలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోన్ ద్వారా ఇవ్వాలని కోరారు. ప్రయాణికులు 9959 225466 నెంబర్ కు ఫోన్ చేసి తమ ప్రయాణ అవసరాలను సలహాలు సూచనల ద్వారా తెలియ జేయాలన్నారు.

వానపాముల ఎరువు తయారీపై అవగాహన

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో వానపాముల తయారి దాని ఉపయోగంపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహనా కార్యక్రమం లో సమన్వయకర్త డాక్టర్ డి. సుధారాణి మాట్లాడుతూ రైతులు క్రమంగా రసాయన ఎరువుల మీద పూర్తిగా ఆధార పడడం వలన మనకి మేలు చేసే సూక్ష్మ జీవులు, వానపాములు అంతరించిపోతున్నాయన్నారు.నేల ఆరోగ్యం, పరిసరాల కాలుష్య నివారణకు వర్మి కంపోస్ట్ ఎరువు అత్యంత ఉపయోగకమైనది పేర్కొన్నారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా.యం. వెంకట లక్ష్మి మాట్లాడుతూ సహజ వాతావరణంలో ఒకప్పుడు నేలలో విరివిగా కనిపించే వానపాములు నేడు కనుమరుగై పోయాయన్నారు. భూసార పెరుగుదల, నాణ్యమైన పంట, మొక్కకు చీడపీడలను తట్టుకునే శక్తి, నేల ఆరోగ్యంగా ఉండాలంటే వర్మి కంపోస్ట్ ఎరువు అత్యంత ఉపయోగకమైనది అన్నారు. దానిని తయారు చేసే విధానాన్ని వివరించారు. శాస్త్రవేత్తలు డా. వి. మంజువాణి, డా. కే.రేవతి, డా. నవీన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సమృద్ధి భారత్ లక్ష్యంగా

సైకిల్ ర్యాలీ అభినందనీయం : కలెక్టర్



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వారు సురక్షిత తీరం- సమృద్ధి భారత్ లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో (సిఐఎస్ఎఫ్) సముద్ర తీర సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ అదనపు పోలీసు అధికారి సత్యనారాయణ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అంతకుమునుపు ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు. ఈ ర్యాలీ చీరాల,ఒంగోలు, కావలి, నాయుడుపేట సముద్ర తీర ప్రాంతాల మీదుగా తమిళనాడులోని కన్యాకుమారికి చేరుకోనుంది. సైకిల్ ర్యాలీలో 50 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కలసి జిల్లా కలెక్టర్, అదనపు ఎస్పి నగరంలో మూడు స్తంభాల సెంటర్ వరకు సైకిల్ తొక్కుతూ వారిని ఉత్సాహపరిచారు. సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్లు వినీత్ కుమార్ ప్రభాకర్, హషబ్ దేవాంగన్, అసిస్టెంట్ కమాండెంట్ అరవింద్ శర్మ, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణశ్వర స్వామిసేవలో కేంద్ర బలగాలు

ప్రజాశక్తి-మోపిదేవి : దేశ సమగ్రతలో భాగంగా భౌగోళిక పరిస్థితులపై అవగాహన కోసం కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు కేంద్రబలగాలు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం మోపిదేవి మండలం చేరుకుంది . ఈ బృందం 216 జాతీయ రహదారిపై వెళ్తూ మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారులు అర్చకులు కేంద్ర బందానికి స్వాగతం పలికి దేవాలయ గొప్పతనాన్ని వివరించారు. చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ కెవి సత్యనారాయణ పర్యవేక్షణలో కేంద్ర బలగాలకు మోపిదేవి నుంచి వీడ్కోలు పలికారు.

విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యార్థులు తరగతి గదిలోనే కాకుండా వారిరంగాలకు చెందిన క్షేత్రస్థాయిల్లోనూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణకుమార్ అన్నారు. ఆ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా కొండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను విద్యార్థులు శుక్రవారం పరిశీలించారు. హైఓల్టేజ్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ కావటం, విద్యుద్ వినియోగదారులకు ముఖ్యమైన ఇంటర్ ఫేస్, ఆపరేషన్ స్థిరత్వం తదితర అంశాలపై విద్యార్థులకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కే.సురేష్‌బాబు, అధ్యాపకులు డి.విజయలక్ష్మీ, డీడీవి ప్రసాద్, వంశీకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈఈఈ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎం శకుంతల, ఎం రమ్య, ఎం గాయిత్రి తదితరులు ఇటీవల ధనేకుల ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నిర్వహించిన ధనుష్ టెక్నికల్ ఫెస్ట్‌లో పలు బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అభినందించారు.



ఇంద్రకీలాద్రిపై నృత్య కళార్చన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై నృత్య కళార్చన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళారాధ్య, సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నృత్య ప్రదర్శన జరిగింది. విజయవాడ కు చెందిన కళాబృందం అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యాచార్య భాగవతుల సౌమ్య ఆధ్వర్యంలో పలు కీర్తనలకు 25 మంది కళాకారులు లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందజేశారు.



నేడు మైలవరం మండల సమావేశం

ప్రజాశక్తి-మైలవరం: మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఎంపీడీవో అనురాధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం: తల్లిదండ్రుల లక్ష్యాలకు దాతల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.3.90 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతలు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. మైలవరం ప్రాంతంలో ఉన్న విద్యార్థులందరూ బాగా చదువుకోవాలనే సంకల్పంతో లక్కిరెడ్డి హనిమిరెడ్డి విద్యాభివృద్ధికి ఎంతో ఖర్చు పెడుతున్నారని ఆ దాతల లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. మైలవరంలో బాలికల వసతి గృహానికి మూడు కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి పాల్గొన్నారు.



ఎఎంసి చైర్మన్ పదవిని ఎస్‌సిలకు కేటాయించాలి

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు ఇంకొల్లు జమలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మైలవరం నియోజకవర్గంలో ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని, ఈ దఫా ఎఎంసి చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలన్నారు. సామాజికపరంగా అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మిర్చి రైతుల్ని ముంచిన దళారి

- ఆత్మహత్యే శరణ్యమంటున్న బాధిత రైతులు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన 15 మంది మిర్చి రైతుల వద్ద నుంచి సుమారు రూ.23 లక్షల రూపాయలు విలువ గల 190 క్వింటాళ్ల మిర్చి పంటను గ్రామానికి చెందిన దళారి మైనేని రామ్‌సాగర్ కొనుగోలు చేశారు. పంటను అమ్మి పది రోజుల్లో రైతులకు డబ్బులు ఇస్తానని చెప్పి 60 రోజులు అవుతున్నప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు డబ్బులు చెల్లించకుండా, మరికొంత మంది దగ్గర అప్పులు చేసిన రామ్‌సాగర్ గత నెల 10వ తేదీ నుండి ఇతర ప్రాంతాలకు పరారయ్యారు. దీంతో దళారి మైనేని రామ్‌సాగర్ కనపడటం లేదంటూ భార్య మైనేని చైతన్య చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లక్షలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంటకు దళారి డబ్బులు చెల్లించకపోవడంతో తమకు ఆత్మహత్యలే శరణ్యమంటూ బుధవారం అర్ధరాత్రి రామ్‌సాగర్ ఇంటి ముందు టెంట్ వేసుకుని పురుగు మందు డబ్బాలతో రైతులు నిరసన తెలిపారు.

నమ్మబలికి మోసం చేశాడు



లింగనబోయిన నరసింహారావు

గ్రామంలో 1.5 ఎకరాలను కౌలుకు తీసుకొని మిర్చి పంటను సాగు చేశా. ఎనిమిది క్వింటాళ్ల మిర్చిని రామ్‌సాగర్ ఒక క్వింటా రూ.13,300 చొప్పున కొనుగోలు చేశాడు. దీని తాలూకా రూ.1.05 లక్షలు, సంవత్సరం క్రితం వడ్డీకి ఇచ్చిన రూ.3.20 లక్షలు రామ్‌సాగర్ దగ్గర నుంచి రావాల్సి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా పంటలు కొనటం, డబ్బులు ఇవ్వడం, వడ్డీలకు తీసుకోవడం మరలా తిరిగి ఇవ్వడంతో బాగా నమ్మబలికి ఇలా చేశాడు.

23 క్వింటాళ్లు అమ్మాను



తెల్లగొర్ల రాంబాబు, మిర్చి రైతు

గ్రామంలో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి పంటను సాగు చేశా. 23 క్వింటాళ్లు అమ్మా. రూ.2.90 లక్షలు డబ్బులు రావాల్సి ఉంది. పంట తీసుకునేటప్పుడు నాలుగైదు రోజులలో డబ్బులు ఇస్తానని చెప్పాడు. 45 రోజులు దాటుతున్నా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. నాలుగు లక్షల రూపాయలు మిర్చి పంటపై పెట్టుబడి పెట్టా. మిర్చి కూలీలకు వడ్డీకి తీసుకుని మరీ కూలి చెల్లించా.



బాధిత రైతులతో మాట్లాడుతున్న రైతు, కౌలురైతు సంఘం నాయకులు

రూ.2.50 లక్షలు రావాలి : మార్తి గోపి, మిర్చి రైతు



గ్రామంలో 1.5 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశా. 17 క్వింటాళ్ల మిర్చిని నా వద్ద నుండి కొనుగోలు చేశాడు. దీని తాలూకా రూ.2.50 లక్షలు రావాల్సి ఉంది. మిర్చి పంటపై రెండు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాను. మిర్చి తీసిన కూలీలకు డబ్బులు లేకపోవడంతో 80 వేల రూపాయలు వడ్డీకి తీసుకువచ్చి కూలీలకు చెల్లించినట్లు తెలిపారు.

రైతులకు న్యాయం చేయాలి



దంతాల వెంకటేశ్వర్లు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి

గ్రామంలో దళారి చేత మోసపోయిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. గ్రామాల్లో కొనుగోలు చేసే దళారులు లైసెన్స్ కలిగిన వారా లేదా అనేది తనిఖీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాబటి మోసపోయిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి



కోటా కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి

వ్యవసాయ రంగంలో జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి. రైతులకు సరైన సమయంలో సబ్సిడీతో విత్తనాలు, ఎరువుల పంపిణీ చేయాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా రైతుల వద్ద నుండి సకాలంలో పంటను కొనుగోలు చేయాలి. అప్పుడే ఇటువంటి మోసాలు జరగవు.

చిరువ్యాపారులపై వేధింపులు ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: గత 40 సంవత్సరాలకు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వారిపై అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల వేధింపులు ఆపాలని సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కె.దుర్గారావు కోరారు. బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ నగరంలో ట్రాఫిక్‌కు, ప్రజలకు అంతరాయం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని తొలగించటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కండ్రిక, రాజీవ్ నగర్, మధురానగర్, సత్యనారాయణపురం, గుణదల, భానునగర్, లెనిన్ సెంటర్లో హాకర్లను తొలగించి వారి కుటుంబాలను రోడ్డు పాలు చేశారని, ఇంకా కొన్ని ప్రాంతాల్లో తొలగించాలని చూస్తున్నారని చెప్పారు. ఈ నెల 12న బీసెంట్‌రోడ్‌లో



కొంతమంది కొత్త వారితో తోపుడుబండ్లు పెట్టించి పాత వారి జీవనోపాధిని దెబ్బతీయాలని చూశారన్నారు. దీనిపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ సిటీ కోశాధికారి వై.సుబ్బారావు, విజయవాడ హాకర్స్, తోపుడుబండ్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బెవర వెంకటేశ్వరరావు (భూలోకం), సిహెచ్ మురళి, బాలబొమ్మ లక్ష్మణ, ఎస్‌కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఐ లవ్ మైలవరం లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-మైలవరం

మైలవరంలోని వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ మైలవరం లోగోను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులకు రిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యా వ్యాప్తికి కెబిఎన్ సేవలు అభినందనీయం

కృష్ణా వర్సిటీ ఇన్చార్జి ప్రొఫెసర్ ఉష



ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యా వ్యాప్తికి కేబియన్ కళాశాల చేస్తున్న సేవలు అపూర్వమని. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతర శ్రమ అవసరమని కష్ణా యూనివర్సిటీ ఇన్చార్జి ప్రొఫెసర్ ఎన్ ఉష అన్నారు. నగరంలోని కేబియన్ కళాశాల 60 వ వార్షికోత్సవ వేడుకలు ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం విద్యార్థుల సందడి వాతావరణంలో నిర్వహించారు. తొలుత ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక రంగం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఇటువంటి తరుణంలో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కాకపోతే విద్యార్థులు ఆయా మార్పులను గమనించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక యువతే అన్నారు. సుగణాలు కలిగిన యువతీ యువకులను దేశానికి అందిస్తున్న కేబియాన్ కళాశాల కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేపివి హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు తోమాండ్రు శేషయ్య, కేబీఎన్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శిలు ఉసిరిక ఉమామహేశ్వరరావు, డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాస్, హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి. నారాయణరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ కమిటీ డాక్టర్ గోళ్ళ బాబా విజయకుమార్, కేబి ఎన్ కమిటీ కోశాధికారి హరి గోపాల్ పాల్గొన్నారు. 60వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాలేజీలో పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం విద్యార్థులచే నిర్వ వాంచిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. స్వాగత సుమాంజలి గీతం ఆద్యంతం ఉర్రూతలూగించింది. అనంతరం విద్యార్థుల ర్యాంప్ వాక్, సంప్రదాయ, పాశ్చాత్య వస్త్రధారణ. గిరిజనుల జీవితాలను కళ్లకు కట్టినట్లు చూపించిన జానపద నృత్యాలు ఆహూతులను అలరించాయి.

చెలరేగుతున్న విద్యుత్ వైర్ల దొంగలు







కట్ చేసిన వైర్లు చూపిస్తున్న దృశ్యం

- రోజుకో ప్రాంతంలో దొంగతనాలు
- పోలీసులకు సవాల్ విసురుతున్న వైనం
- వేసవిలో నీటి కొరతతో రైతుల ఆవేదన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో విద్యుత్ కేబుల్ వైర్ల దొంగలు చెలరేగిపోతున్నారు. సుమారు మూడు సంవత్సరాల నుంచి 16 గ్రామాలు 8 లంక గ్రామాలలో కలిపి రోజుకో చోట దొంగతనం చేస్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. దొంగతనంలో నైపుణ్యం ప్రదర్శించి రోజుకో ప్రాంతంలో బోర్లకున్న వైర్లను కత్తిరించుకుని దొంగతనం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ చుట్టూ రైతులు తిరిగి ఎన్నిసార్లు కంప్లైంట్ చేసినా ఒక్క దొంగను కూడా పట్టుకోలేకపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైర్లతోపాటు ట్రాన్స్ఫార్మర్లు పగలకొట్టి అందులో ఉన్న రాగి వైరుని సైతం చోరీ చేసి వెళ్లిన దొంగలను పట్టుకోకపోవడంపై రైతులు తీవ్ర విమర్శలు పోలీసులపై చేస్తున్నారు. అసలే ఎండాకాలం పంట పొలాలకు నీరు అందక ఒకపక్క ఇబ్బంది. మరోపక్క దొంగలు వైర్లను తస్కరించటం వలన వాటిని బాగు చేసుకుని చేనుకు నీళ్లు పెట్టడానికి మరో వారం రోజులు పడుతుందని దీనివల్ల పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. విద్యుత్ స్తంభం నుంచి సబ్మెర్సిబుల్ మోటర్‌కు మధ్యలో ఉన్న కేబుల్ లో రాగి వైరు ఉంటుంది. దీనిని కట్ చేసి పొలంలోనే పైన ఉన్న పొరను కాల్చి రాగి వైర్ దొంగిలిస్తున్నారు. దీనివల్ల రైతులు సబ్మెర్సిబుల్ మోటార్ ను నలుగురు మనుషుల సాయంతో పైకి లాగి దొంగలు కట్ చేసిన వైర్‌కి జాయింట్ వేసి విద్యుత్ స్తంభం వద్ద కనెక్షన్ ఇచ్చి మరల మోటర్‌ను ఆన్ చేసుకోవలసిన పరిస్థితి ఎదురవుతుంది. దీనివల్ల పొలానికి నీరందించడంలో ఆలస్యమై పొలాలు ఎండిపోతున్నాయని చెబుతున్నారు. తాజాగా బుధవారం రాత్రి కళ్ళంవారి పాలెం గ్రామంలో 80 సబ్మెర్సిబుల్ మోటార్ల కేబుల్ వైర్లు, గురువారం రాత్రి పాములలంక గ్రామంలో 100కు పైగా కేబుల్ వైర్లను దొంగలు తస్కరించుకుపోయారు. వైర్ల దొంగలను పట్టుకుని తమ బాధలను తీర్చాలని రైతులు కోరుతున్నారు.



వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వి.వి.ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ గుడివాడ వారి సౌజన్యంతో కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శిక్షణ జేసీఐ సెక్రటరీ జెసికె మోనిష్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ జెసి అన్నం చిన్న వీరస్వామి, ప్రెసిడెంట్ జె సి హెచ్ జి ఎఫ్ లక్కీ జైన్, ట్రైనర్ జె ఎఫ్ ఎస్ కష్ణ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత, వత్తి రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన కమ్యూనికేషన్ సమర్థత, నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవడానికి గల సూచనలను సలహాలను అందించారు. విద్యార్థులకు తమ బలాలను బలహీన తలను తెలుసుకునే కొన్ని ఆక్టివిటీస్ ను చేయించారు. అలాగే విద్యార్థులకు ఒక విషయాన్ని వ్యక్తపరచడంలో భాష ఎంత ప్రాముఖ్యత వ్యవహరిస్తుందో ముఖ కవళికలు హావభావాలు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాయని తెలిపారు. ఎదురయ్యే ప్రతి పరిస్థితి నుంచి ఒక మంచి విషయం నేర్చుకోవాలని తెలిపారు. చివరిగా వచ్చిన అతిధులను మెమెంటో బహుకరించి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు ప్రతీనిది డాక్టర్ టి బాలకష్ణ అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి డాక్టర్ పి.రవిష డాక్టర్ టి ప్రశాంతి బి సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

26న శ్రీ లక్ష్మీతిరుపతమ్మ కల్యాణవేదిక ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 26న పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మ దేవస్థాన ఆవర ణలో నూతనంగా నిర్మించిన కల్యాణ వేదికను ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ శుక్రవారం తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డుతూ జాస్తి చౌదరయ్య, సుశీలదేవి సౌజన్యంతో గ్రామస్థులు, భక్తుల సహకారంతో లక్ష్మీతిరుపతమ్మ కల్యాణ వేదికను నిర్మించినట్టు చెప్పారు. జీ ప్లస్ టూ కల్యాణ వేదికలో గ్రౌండ్ ఫ్లోర్ డైనింగ్ హాల్, ఫస్ట్ ఫ్లోర్లో కల్యాణం జరుపుకునేందుకు ఫంక్షన్ హాల్, గెస్ట్ రూమ్లు, వెయిటింగ్ హాల్ను నిర్మించామన్నారు. ఆలయ కమిటీ కోశాధికారి జాస్తి ఫణిశేఖర్ పాల్గొన్నారు.

బందరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరు అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందించాలని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు. బందరు స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం నగర పరిధిలోని పాత రైల్వే స్టేషన్ నుంచి బందరుకోటకి వెళ్లే రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఇతర కూటమి నాయకులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో మచిలీపట్నం పోర్టు రోడ్డుకు ఎంతో ప్రత్యేకత ఉందని, ఈ రోడ్డును మరింత సుందరీకరణగా తీర్చిదిద్దే క్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చేం దుకు నేటి కార్యక్రమంతో శ్రీకారం చుట్టా మన్నారు. ప్రభుత్వం, కూటమి నాయకుల సహకారంతో నగరం మొత్తాన్ని ఇదే రీతిలో పచ్చదనంగా మార్చేందుకు, రహదారులను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా నగరంలో రహదారుల కిరువైపులా ఉన్న ఆక్రమణలను ఇప్పటికే తొలగిస్తూ వస్తున్నామని అన్నారు. నగరంలోని రహదారులపై పశువుల సంచారంతో ప్రమాదాలకు ముప్పుగా మారిందని, దీనిని అధిగమించేందుకు మంగినపూడి బీచ్ ప్రాంతంలో 15 ఎకరాలు కేటాయించి, పట్టించుకోని పశువులను అక్కడకు తరలిస్తామన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలను అరికట్టాలి : సిపిఎం



మాట్లాడుతున్న మల్లంపల్లి ఆంజనేయులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న గంజాయి విక్రయాలను నియంత్రించేందుకు పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి యువత జీవితాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. జల్సాలకు అలవాటు పడిన యువకులు గంజాయిని తీసుకువచ్చి విక్రయించడం, తాగడం చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి తాగిన యువకులు మత్తులో ఆడపిల్లలపై అఘాయిత్యాలకు తెగబడుతున్నారని అన్నారు. వీరపనేని గూడెంలో జరిగిన గ్యాంగ్ రేప్ లోని నిందితులు అందరూ గంజాయి విక్రయాలు చేసే వారే అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామని చెప్పడం తప్ప చేతల్లో కనిపించడం లేదని విమర్శించారు. అదేవిధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు కావడంతో యువకులు మందు తాగి రాత్రిళ్ళు బీభత్సం సష్టిస్తున్నారని చెప్పారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన మరో ఆరుగురు నిందితులను కూడా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, నాయకులు కె. వెంకటేశ్వరరావు, ఏసుదాసు, సాంబశివరావు, మీరా ఖాన్, మరియదాసు రాంబాబు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌కు బానిసలు కావొద్దు : జడ్జి



ప్రజాశక్తి-ఉంగుటూరు : సెల్ ఫోన్‌ల వల్ల బాలల జీవితాలు పాడవుతున్నాయని గన్నవరం పస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి కుమారి బి శిరీష అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గన్నవరం బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఫోక్స్ యాక్ట్ చట్టం పై అవగాహన కోసం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి శిరీష మాట్లాడుతూ నేరగాళ్ళ బారి నుండి 18 సంవత్సరాల వయస్సు లోపు బాలలను సంరక్షించేందుకు 2012 లో ఫోక్స్ యాక్ట్ చట్టం వచ్చిందన్నాఉ. ఆ చట్టం ద్వారా అనేక మంది నేరస్తులను శిక్షించామని అన్నారు. చదువుకునే దశలోనే మన భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలన్నారు. మనం ఏదైతే లక్ష్యం అనుకున్నామో దానిని సాధించడం పైనే మన దృష్టి కేంద్రీకతమై ఉంటే ఖచ్చితంగా సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎస్ఐ యు గోవింద్, గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి రవి, న్యాయవాదులు నీరజ, రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్థలం పేపర్లు అందిస్తున్న దృశ్యం

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం వితరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వెణుతురు మిల్లి గ్రామంలో 299 గజాల స్థలాన్ని (సుమారు రూ.4,04,000) ఆ గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన కొల్లిపర సత్యనారాయణరావు, సత్యవతి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు, కుమార్తెలు వారి సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయించి దస్తావేజులను వెణుతురు మిల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ అభివద్ధిలో తమ తల్లిదండ్రుల ఆశీస్సులతో వారి వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ కూడా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అగ్నివీర్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారతీయ సైన్యం అగ్నిపథ్ స్కీమ్ కింద 2025-26 రిక్రూట్మెంట్ సంవత్సరానికి సంబంధించి కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ (సిఇ ఇ) కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డి కె.బాలాజీ తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ ప్రక్రియ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కష్ణా, పరవతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కోనసీమ, ఏలూరు, కాకినాడ, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులకు అందుబాటులో ఉందన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి పాస్, 8వ తరగతి పాస్)వారు దరఖాస్తు చేయవచ్చు అన్నారు.1 2 మార్చి నుండి 2025 ఏప్రిల్ 10 తేదీ లోపు ఆన్‌లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఫేజ్-1లో ఆన్‌లైన్ వ్రాత పరీక్ష జూన్ నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఫేజ్-2లో (అర్హత సాధించిన అభ్యర్థుల కోసం రిక్రూట్మెంట్ ర్యాలీ తేదీ త్వరలో ప్రకటించబడుతుందన్నారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దేశ సేవకు అగ్నివీర్‌గా చేరడానికి ఇదొక అద్భుతమైన అవకాశం అని, అర్హత కలిగిన యువకులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, విశాఖపట్నం ను సంప్రదించాలని కోరారు.

మచిలీపట్నం పరిధిలో ప్రతిరోజూ 'మీకోసం'

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యలు, పరిసరాల శుభ్రత సమస్య, కాలువలు శుభ్రం చేయక పోవటం, వీధి దీపములు వెలుగక పోవటం, రోడ్డు మీద ఆక్రమణల సమస్య మొదలైన నగరపాలక సంస్థకు చెందిన సమస్యలకు సంబంధించి ప్రతిరోజు మచిలీపట్నం నగరపాలక సంస్థ మీ కోసం విభాగానికి చెందిన 9849907989 కు ఫోన్ చేసి తెలియజేయాలని కమిషనర్ బాపిరాజు కోరారు. ఉదయం ఆరుగ గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఫోన్ ద్వారా గానీ, నగరపాలక సంస్థ మీ కోసం విభాగానికి స్వయంగా వచ్చి వినతి పత్రం ఇవ్వొచ్చని అన్నారు. సదరు సమస్యల పరిష్కారనికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పండుగ రోజులు, శెలవు దినాలు, ఆదివారములలో కూడా మీ కోసం విభాగం పని చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

ఇళ్ల స్థలాల కోసం పి.నైనవరంలో రెండో రోజూ ర్యాలీ

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, పి.నైనవరం ఇళ్ళ స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం కూడా ర్యాలీ నిర్వహించారు. లబ్దిదారులతో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుండి కుక్కల వారి కుంట భూమి వరకు ప్రదర్శన నిర్వహించి భూ పోరాటం నిర్వహించారు. పేదలు చెట్లు, తుప్పలు తొలిగించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ పి.నైనవరం గ్రామ పరిధిలో గత ప్రభుత్వం 334 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని, అందులో కేవలం 44 మందికి పి.నైనవరం గ్రామ పరిధిలో ఇళ్ల స్థలాలు కేటాయించారని, మిగతా 286 మందికి ఊరికి దూరంగా వుండటం వల్ల



నివాసయోగ్యంగా లేకుండా పోయాయని తెలిపారు. స్థలాలు ఇచ్చిన భూమిలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఎవరు ఎటువంటి ఇంటి నిర్మాణం చేయలేదన్నారు. అందువలన పి.నైనవరం గ్రామ పరిధిలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పర్యాయాలు అధికారుల దష్టికి తీసుకెళ్లారని తెలిపారు. గ్రామ పరిధిలోనే ప్రభుత్వం విడుదల చేసిన జీవో యం.యస్. 23(27-01-2025) ప్రకారం మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి నైనవరం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్న రకరకాల కారణాలతో అధికారులు ఆ భూములు ఇవ్వటానికి సిద్ధపడటం లేదని, జీవో నెంబర్ 23 ప్రకారం పేదలు ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం పేదలు ఆక్రమించిన భూమిని భూమి స్వభావాన్ని మార్చి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ళ స్థలాల పోరాట కమిటీ సభ్యులు కళావతి ,జమున విజయమ్మ, రమణ, కనకమహాలక్ష్మి, దావు శ్రీనివాసరావు భాజీ, చిన్న సట్టు. శ్రీనివాసరావు సురేష్ బాబు, సిపిఎం విజయవాడ రూరల్ మండలం కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, ఇళ్ళ స్థలాల లబ్ధిదారులు 200 మంది పాల్గొన్నారు.

విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: గత ప్రభుత్వ కాలంలో సోలార్ విద్యుత్ యూనిట్ రు.2.49లకు సెకీతో చేసుకున్న ఒప్పందం ప్రజల మీద



భారాన్ని మోపేదిగా ఉందని, ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం, యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అదే సోలార్ ఎనర్జీ యూనిట్ రు.4.60కు ఒప్పందం చేసుకోవటం ఏమిటని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ యం.వి. ఆంజనేయులు ప్రశ్నించారు. స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో చేసుకున్న ఒప్పందాలను ఆమోదించ వద్దని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌కు విజ్ఞప్తి చేసిందన్నారు. సోలార్ ఎనర్జీ సరఫరా కోసం యాక్సిస్ ఎనర్జీ సంస్థతో యూనిట్ రూ.4.60 చొప్పున 25 ఏళ్ల పాటు ఒప్పందం చేసుకోవటం అంటే ఈ అధిక ధరను 25 ఏళ్ల పాటు వినియోగదారులపై రుద్దడమే అవుతుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందాలు ప్రజలకు భారంగా మారనున్నాయని చెప్పారు. వినియోగదారులకు భారంగా మారబోతున్న ఈ ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు యుబి కృష్ణయ్య, వివిఎస్ రామరాజు, ఎ పున్నారావు, వి సాంబిరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

23న కుసుమ ధర్మన్న జయంతి సభ

ప్రజాశక్తి-కంచికచర్ల: జాతీయోద్యమకారులు, తొలి దళిత కవి కుసుమ ధర్మన్న జయంతి సభను ఈ నెల 23న ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు విజయవాడలోని జిల్లా కోర్టు ఎదురు బుక్ సొసైటీ హాల్లోని నాల్గో అంతస్తులో జరుగుతుందని బహుజన రచయితల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి, ప్రముఖ సాహిత్య విమర్శకులు జి.లక్ష్మీ నరసయ్య, సాహితీ ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ, ప్రముఖ కవి షేక్ కరీముల్లా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కాకాని ఆశయ సాధన సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ తరుణ్ కాకాని ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా నగర వాసులకు మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో బెంజిసర్కిల్ వద్ద కాకాని విగ్రహం వద్ద శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రవికుమార్, రాజు, స్థానిక నాయకులు రమేష్ మాదాల, అవ్వారు బుల్లబ్బాయి, పైలా సురేష్ బాబు, జాస్తి సతీష్ పాల్గొన్నారు.

ఎపిలో క్రికెట్ స్టేడియాల అభివృద్ధికి బిసిసిఐ సహకారం : ఎంపి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎపిలోని 175 నియోజకవర్గాల్లో ఏడాదికి 30 గ్రౌండ్స్ చొప్పున అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఏపిలో ఎసిఎ చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేసేందుకు శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో కూడా స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అమరావతిలో నిర్మించబోయే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రెండున్నరేళ్లలో పూర్తి చేయటం జరుగుతుందన్నారు. ఎపికి నేషనల్ గేమ్స్‌తో పాటు అన్ని క్రీడలు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విజయనగరం, మూలపాడులో క్రికెట్ అకాడమీలను నెలకొల్పబోతున్నట్లు తెలిపారు. ఈ అకాడమీల్లో ట్రైనింగ్ తో పాటు ఎడ్యుకేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి సీనియర్ నాయకులు నరసింహచౌదరి పాల్గొన్నారు.

28న ధర్నాను విజయవంతం చేయండి : సత్యబాబు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇళ్ల స్థలాలు, ఇళ్ల సమస్యలపై ఈనెల 28 న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి సత్యబాబు పిలుపునిచ్చారు. సిపిఎం పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో 50 డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో ఇళ్ల సమస్యలపై వీధి సమావేశాలు నిర్వహించారు. ఇల్లు లేని వారికి రెండు సెంట్ల ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. టిట్కో లబ్దిదారులకు ఇళ్ల అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్లు చేయాలన్నారు. ఎనిమిదేళ్ళ క్రితం టిట్కో ఇళ్లకు డబ్బులు కట్టిన లబ్దిదారులకు నేటికీ ఇల్లు అప్పగించకుండా బ్యాంకు రుణాలు, వడ్డీలు భారాలు వేయడం పేదల కష్టాన్ని దోచుకోవడమే అవుతుందన్నారు. కబేళా ప్రాంతంలో ఖాళీగా ఉన్న 3 ఇళ్లను పేదలకు ఇవ్వాలని, వైఎస్ఆర్ కాలనీలో ఖాళీగా ఉన్న జేయన్ యంయుఆర్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజు, పి మహేష్, కే లక్ష్మణ దుర్గారావు శ్రీ దుర్గా పాల్గొన్నారు.

ఘనంగా కవితా దినోత్సవం



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ విభాగాలు, లిటరరీ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన ప్రపంచ కవితా దినోత్సవంలో విద్యార్థులు చేసిన స్వీయ కవితాగానం ఆకట్టుకుంది. తెలుగు కవితల పోటీల్లో వాగ్దేవి, శామ్యూల్, హిందీలో మాన్సీ, చాయా సుతార్, ఆంగ్లంలో బి.దుర్గాభవాని, పి.హర్షిత, విధి,బి.త్రివిక్రం విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రముఖులు రాసిన కవితలను కూడా విద్యార్థులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని శాఖాధిపతులు డా.జి. శ్రీలత, డా ఎం. జయలక్ష్మి, డా. ఎన్.శివకుమార్ పర్యవేక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డా.మనోరంజని ఉత్తమ కవితలు రాసిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు, పతకాలు, పుస్తకాలు అందచేశారు. వ్యర్థ పదార్థాలను కళాకృతులుగా మలచే క్రాఫ్ట్ పోటీల్లో గెలుపొందిన హిందీ విద్యార్థినులు పి. హిమబిందు, ఖాసిం షరీఫ్ లను డైరెక్టర్ వేమూరి బాబూరావు అభినందించారు.

ప్రజాశక్తి-తిరువూరు: ప్రపంచ కవితా దినోత్సవాన్ని తిరువూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలోని మాజీ సర్పంచ్ ఉయ్యూరు అనసూయ నివాసంలో ఘనంగా జరిగింది. 1999లో యునెస్కో వారిచే నిర్ణయించబడిన ప్రపంచ కవితా దినోత్సవం రోజున కవిత్వాన్ని సమాజానికి మరింత చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని రచయితల సంఘం గౌరవాధ్యక్షులు పసుపులేటి వెంకయ్య అన్నారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనాన్ని అనసూయ ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనంలో పలువురు కవులు వర్తమాన సమాజంలో ఉన్న సమస్యలపై తమ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి రేపాక రఘు నందన్, కవులు తోట ఉమామహేశ్వరరావు, రాధారాణి, వజ్రాల ఇందిర, భరతకుమారి, నండూరి అనూరాధ, దారా మాధవి విశ్వనా ధుని శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై పోలీసులకు అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ అండ్ గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ వారి సహకారంతో డ్రగ్స్ అబ్యూస్‌పై పోలీస్ సిబ్బంది అధికారులకు శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగ సమస్యను ఎదుర్కొనటానికి ముందడుగు వేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డాక్టర్ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకునే వారిలో కొంతమంది మొదటిగా సిగరెట్ ఆల్కహాల్ వంటి వాటి ద్వారా ప్రారంభించి యాంగ్జైటీ, బాధ, ఒత్తిడి ఒంటి కారణాలతో డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ యాక్ట్ ద్వారా కేసులు నమోదు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 2022 సుప్రీంకోర్టు ద్వారా ఇచ్చిన గైడెన్స్ ప్రకారం ఏ విధంగా కేసు నమోదు, నమూనా సేకరణ



మాట్లాడుతున్న సిపి రాజశేఖరబాబు

వారి వైద్య పరీక్షలు ప్రాసిక్యూషన్ వంటి వాటిలో మెళుకువలు, జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి జి.వి సరిత, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ చైర్ పర్సన్ ఉమారాజ్, టాస్క్‌ఫోర్స్ ఎడిసిపి ఎ.శ్రీనివాస రావు, సిటిసి ఎసిపి ఉమామహేశ్వరరెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎసిపి కిరణ్ పాల్గొన్నారు.

కాల్వలో పడి ఒకరు మృతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద బుడమేరు కాల్వలో ప్రమాదవశాత్తు పడి ఓ విద్యార్థి మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. బాలుడు కవులూరు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కుమార్‌గా గుర్తించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డుప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని అనుమంచిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఆటోలో గండ్రాయి నుండి అనుమంచిపల్లి గ్రామానికి వస్తుండగా గండ్రాయి గ్రామం దాటిన తర్వాత దర్గా సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఆటో రోడ్డు ప్రక్కన గల వరి పొలంలో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థినులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి వేరే ఆటోలో తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఇంటికి పంపించారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం

పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గంపలగూడెం వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగింది. ఎండలు మండుతున్న కారణంగా, దప్పిక తీర్చేందుకు చల్లని మజ్జిగ అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో జరిగింది. సంఘ సభ్యులు సముద్రాల జ్యోతి, వనమా సత్యవాణి, పద్మ, నేరెళ్ల ప్రసన్న, కుందా కళ్యాణి, కొల్లా విజయలక్ష్మి తదితరులు ఉన్నారు. పరీక్షలు ముగిసే అంతవరకు ఈ వితరణ కొనసాగుతుందని సభ్యులు తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ కర్లపాటి కృష్ణమూర్తి పుణ్యతిథిని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ఆరు వేల రూపాయల విలువైన సామాగ్రిని అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది రాజశేఖర్, లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొన్నారు.



ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : బార్ అసోసియేషన్ ఆఫ్ గన్నవరం ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. ప్రెసిడెంట్ గా కే. సుబ్రహ్మణ్యేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా జాస్తి తాతారావు, ఉపాధ్యక్షులుగా ఎస్.వి. సాంబశివరావు, సంయుక్త కార్యదర్శిగా వీవీ. స్వామి, కోశాధికారిగా ఈడే వాసుదేవరావు, లేడీ రిప్రెజెంట్ టివ్‌గా కే. స్రవంతి, కార్య నిర్వాహక సభ్యులుగా పి.ఎన్. రాయుడు. సిహెచ్. అంజయ్య, ఏ.కృష్ణకిషొర్ అనుమోలు వెంకటేశ్వరరావు, సక్కుబాయి, భాస్కర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తిరివీధి వెంకయ్య వ్యవహరించారు. నూతన కమిటీకి న్యాయవాదులు మరీదు తంబి కుమార్, బద్రీనాథ్ అభినందనలు తెలిపారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము

శివారు ప్రాంతాలకు తాగునీరు అందేలా చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : వేసవిలో గుడివాడ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుడివాడ పట్టణం రాజేంద్రనగర్‌లోని తన స్వగహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, ఎమ్మెల్యే రాము పలు అంశాలపై మాట్లాడారు. తాగునీరు, శానిటేషన్ పై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. శివారు ప్రాంతాలకు సైతం తాగునీటి ఇబ్బందులు తలెత్తకూడదని రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి-అవినగడ్డ : ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని మత్స్య శాస్త్రవేత్త జె యశ్వంత్ కుమార్ సూచించారు. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు చేపలు రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై హైదరాబాదు జాతీయ మత్స్య అభివద్ధి మండలి వారి సహకారంతో బందుల చెరువు గ్రామంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో యశ్వంత్ కుమార్ చాపలు రొయ్యలతో చేసే విలువ ఆధారిత ఉత్పత్తులు అయిన ఫిష్ కట్లెట్, ఫిష్ బాల్స్, చేపల పచ్చడి రొయ్యల పచ్చడి, చాప మురుకులు, ఫిష్ ఫింగర్స్, చాప పకోడీ, ఫిష్ సమోసా గురించి వివరించి వాటిని తయారు చేసే విధానం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉత్పత్తులను తయారు చేసి పారిశ్రామికవేత్తగాల్లగా ఎదగాలని సూచించారు. అనంతరం మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

పాఠశాల ఆవరణలో గ్రామసభపై మండిపాటు

ప్రజాశక్తి-చల్లపల్లి : తరగతులు జరిగే జరిగే సమయాలలో పాఠశాల ఆవరణలో ఎటువంటి సభలు సమావేశాలు నిర్వహించకూడదని చెప్తున్నా నిబంధనలను తుంగలో తొక్కిన రెవెన్యూ అధికారులపై ప్రజలు మండిపడు తున్నారు. మండల పరిధిలోని వక్కలగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ వనజాక్షి పర్యవేక్షణలో మండల పరిధిలోని వక్కలుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం నుంచి రీ సర్వేపై రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. తరగతులు జరుగుతున్న సమయంలో పాఠశాలల ఆవరణలో ఎటువంటి సభలు సమావేశాలు నిర్వహించ కూడదని నిబంధనను పక్కకు పెట్టి, పాఠశాలలో తరగతులు జరుగుతున్న తమకేమీ పట్టనట్లు, పాఠశాల ఆవరణలో రీసర్వే పై గ్రామ సభ నిర్వహించడంపై పలువురు మండిపడుతున్నారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు పిల్లలకు పాఠాలు చెబుతుంటే మరోపక్క గ్రామ సభకు వచ్చిన రైతులకు మైక్ లో సూచనలు ఇస్తూ సభ నిర్వహించటంపై పలువురు విద్యావేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పాఠశాల తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడిని శుక్రవారం ఈ విషయమై అడగ్గా తనకు ఏమీ తెలియదని అనుమతి ఎవరు ఇచ్చారో, ఏమిటో కూడా తనుకు ఏమీ తెలియదని అన్నారు.



పాఠశాల ఆవరణలో సభ నిర్వహిస్తున్న దృశ్యం



ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్.ఆర్.జి.ఈ.సి. ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో విజయవాడ నుండి క్యాపిటల్ హాస్పిటల్స్, గుడివాడ నుండి అర్క హాస్పిటల్స్, స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయోగ్నోస్టిక్స్, లక్ష్మీ స్కిన్ క్లినిక్, శ్రీ సాయి శ్రేయాన్ కిడ్ని అండ్ స్కిన్ కేర్ సెంటర్ వైద్యులు పాల్గొని మధుమేహం, రక్తపోటు, ఇ.సి.జి., హద్రోగ సమస్యలు, గర్భం సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధుల సమస్యలు, నరముల సమస్యలు వంటి వాటిపై ప్రాథమిక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ , వైద్యులు, ఫ్యాకల్టీ క్లబ్ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ అధ్యక్షులు టి.ఎం.రాజ శేఖర్, కార్యదర్శి జి. కిరణ్ బాబు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ వై. రెడ్డయ్య చౌదరి, మాజీ అధ్యక్షులు ఎ.సుబ్రహ్మణేశ్వర రావు, ఎం. రమణమూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి జి. నరేష్, సభ్యులు వై.నాగేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, టి. ఉమామహేశ్వర రావు,జి.టి.ఎన్. వీరేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీహరి హత్య కేసులో వాస్తవాలు బయటపెట్టాలి : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఐదేళ్ల క్రితం సంచలనం సష్టించిన డాక్టర్ శ్రీహరి రావు హత్య కేసు కు సంబంధించి ఇప్పటికైనా వాస్తవాలు బయటపెట్టాలని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కోరారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గురువారం శాసనసభ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ డాక్టర్ శ్రీహరి రావు హత్యపై శాసనసభలో ప్రస్తావించడం మంచి పరిణామం అన్నారు. అయితే ఆయన నెపాన్ని తనపై రుద్దే ప్రయత్నం చేయడానికి ఎక్కువ ప్రయత్నం చేశారని, ఇప్పటికైనా సిఐడి ఎంక్వయిరీ వేస్తారా లేదా సిబిఐ చేత ఎంక్వాయి చేయించి నిజాలు నిగ్గు తేల్చాలని కోరారు. అదేవిధంగా ఎథిక్స్ కమిటీ చైర్మన్గా బుద్ధ ప్రసాద్ నియమించడం ఆశ్చర్యం ఇస్తుందన్నారు. ఆయనకు ఎటువంటి ఎథిక్స్ ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు పిల్లల పార్టీ అని, ఆరు శాతం ఓట్లు కూడా లేని పార్టీలో ఎవరు చేరుతారంటూ ఎద్దేవా చేసిన బుద్ధ ప్రసాద్ వారం తిరగకుండానే ఆ పార్టీలో చేరడం ఆయనకున్న గొప్ప ఎథిక్స్ గా చెప్పుకోవచ్చును అన్నారు. అధికారంలోకి వచ్చి గడచిన తొమ్మిది నెలల కాలంలో ఆయన కుటుంబ సభ్యులు నియోజకవర్గంలో ఎటువంటి దోపిడీకి పాల్పడుతున్నారో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జయ గోపాల్ పాల్గొన్నారు



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాబు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, తడి, చెత్త పొడి చెత్త వేరుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేధించాలని పమిడిముక్కల ఎంపిడిఓ డి వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తాడంకి, కృష్ణాపురం, కపిలేశ్వరపరం తదితర అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు జరుగు తున్నా యని, తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి ఎస్ రమేష్, పలు గ్రామాల కార్యదర్శులు భవాని ప్రసాద్, స్వామి, తాళ్లూరి వెంకటరమణ, లక్ష్మి పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ అభివద్ధిలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా వేదికలో వచ్చిన వినతులను పరిశీలించి అధికారులతో మాట్లాడి పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న తాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నామని, ఆ దిశగా ముందుకు వెళుతూ ఇప్పటికే అనేక గ్రామాల్లో సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. ప్రజా వేదిక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసే మురళి, గ్రామ సర్పంచ్ వెలగలేటి రమ్య,ఎండిఓ బివై విష్ణుప్రసాద్, టిడిపి నాయకులు అట్లూరి రమణ ప్రసాద్, వర్రే నాగరాజు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని వలంద పాలెం 3.వ డివిజన్ రంగా బొమ్మ వద్ద జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ ఉచా చంటి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బండి రామకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న వేసవిని దష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డం రాజు, వంపుగడవల చౌదరి, వడ్డీ చిరంజీవి, గంటాసురేష్, పొన్నూరు శేఖర్, ఉడుముల బుజ్జి, కోటి, తోటరాజేష్ పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలని ఎంపీడీవో టి. విజయ సారథి కోరారు. మండల కేంద్రమైన గుడ్లవలేరు పంచాయతీ పరిధిలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్తను ఎట్టి పరిస్థితుల్లో కలపకుండా వేరువేరుగా ఉంచాలని వివరించారు. ప్రతి ఇంట్లో రెండు డస్ట్ బిన్లు ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. తడి చెత్త పొడి చెత్త విభజించడంపై నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ జే ఎల్ నరసింహారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివద్ధికి అన్ని విధాల కషి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం నగరం 3వ డివిజన్ వలందపాలెంలోని జామియా మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ మహమ్మద్ ఇక్రముల్లా, మూడో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మహమ్మద్ సిద్ధిక్, పార్టీ ఇంచార్జ చిన్నం సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యం

జాతీయ సదస్సులో ప్రముఖ సిఎ సంతోష్‌కుమార్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: గనుల్లో లభించే వనరులను అవసరానికి మించి వినియోగించడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, పిబి సిద్ధార్థ కళాశాల వ్యవస్థాపకుల్లో ఒకరు పర్వతనేని బ్రహ్మయ్య కుమారుడు పర్వతనేని సంతోష్‌కుమార్ అన్నారు. సుస్థిర భవిష్యత్తును నిర్దేశించే పర్యావరణ, సామాజిక పాలనా కారకాలు అనే అంశంపై పీబి సిద్ధార్థ కళాశాలలోని ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వెబినార్ హాల్‌లో జరిగిన రెండు రోజుల ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సి సహకారంతో నిర్వహించిన జాతీయ అవగాహన సదస్సులో మొదటి రోజు పర్వతనేని సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూతాపం మూలంగా ప్రస్తుతం అన్ని సీజన్లలో ఎండలు మండిపోతున్నాయని తెలిపారు. భూమి ఉష్ణోగ్రతను పెంచేస్తున్న కర్బన ఉద్గారాలను కట్టడి చేయనిదే వాతావరణ సమతుల్యతను పునరుద్ధరించలేమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచం నలుమూలల్లో ఉన్న హిమ పర్వతాలు కూడా తరిగిపోతున్నాయని, భూతాపం పెరగడం, భూకంపాలు, వరదలు, అడవుల కార్చిచ్చులు, అనేక రకాల వ్యాధులు ప్రబలడం లాంటి దుష్పరిణామాలు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. జాతీయ సదస్సులో వివిధ రాష్ట్రాల నుండి విద్యావేత్తలు, పర్యావరణవేత్తలు, కోల్ ఇండియా ప్రతినిధులు పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ లలిత్ ప్రసాద్, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేష్ సి జంపాల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మనోరంజని, లీడ్ ఈఎస్‌జి కార్పొరేట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ హరీష్ శ్రీవాత్సవ వంగల, ఎంఎస్‌సీఐ డైరెక్టర్ టి.శ్రీ శశిజోత్న్న, సదస్సు సమన్వయకర్త డాక్టర్ ఎండీఎస్ రహమాన్ పాల్గొన్నారు.



నేటి నుంచి ట్రావెల్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: జాతీయ, అంతర్జాతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా విజయవాడలో రెండు రోజుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రావెల్ ఎగ్జిబిషన్ (ఐఐటీఈ) డైరెక్టర్ అనురాగ్ గుప్తా తెలిపారు. శుక్రవారం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. విజయకృష్ణ సూపర్ బజార్‌పైన ఉన్న అమరావతి కన్వెన్షన్స్‌లో ఈ నెల 22, 23 తేదీల్లో ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. భారతదేశంలో ప్రీమియర్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్ ఇదని చెప్పారు. ఈ ట్రావెల్ ఎగ్జిబిషన్ దేశీయ, అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానాలు, హోటళ్లు, రిసార్ట్‌లు, అనుబంధ సేవలు, దేశ విదేశీ టూర్ ఆపరేటర్ల వివరాలు అందిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజంతో పాటు మధ్యప్రదేశ్ టూరిజం తదితర రాష్ట్ర పర్యాటక సంస్థలనూ ప్రదర్శిస్తుందన్నారు. ఎగ్జిబిషన్లో స్టాళ్లు ఏర్పాటు చేసిన వారు తాము అందించే గమ్యస్థానాలు, హోటళ్లు, వసతి, ట్రావెల్, టూర్ ప్యాకేజీలు, ఇతర సేవల గురించిన సమగ్ర సమాచారాన్ని వివరిస్తారని తెలిపారు. విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో పర్యాటకాసక్తిని పెంపొందించడం, వారి సెలవుల్లో అత్యుత్తమ పర్యాటక అనుభవాలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రయాణికులు గమ్యస్థానాన్ని ఎంచుకోవడానికి వన్ స్టాప్ షాపుగా ఈ ప్రదర్శన ఉంటుందన్నారు.



చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: 18 సంవత్సరాల్లోపు పిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని జగ్గయ్యపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మైలబత్తుల శోభారాణి అన్నారు. మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో గ్రామ న చివాలయంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నేపాగ సుందర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ పలు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం మేజిస్ట్రేట్ శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరావులను గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, న్యాయవాదులు జుజ్జువరపు వెంకటరావు, కరిసే రత్నబాబు, జుజ్జువరపు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో శుక్రవారం చింతలపూడి బార్ అసోసియేషన్ న్యాయవాది జి.వనితపై అక్రమ దాడిని ఖండిస్తూ అదే విధంగా న్యాయవాది పట్ల పోలీసులు నిర్లక్ష్య ప్రవర్తనను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ గౌడ్, ఎం ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, కె ప్రతాప రెడ్డి, కిషోర్, అశోక్, నరేష్, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.



అంబటి సిల్క్స్ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అంబటి సిల్క్స్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ అంబటి రామ కృష్ణ తెలిపారు. నగరంలోని డివి మ్యానర్ హోటల్ రోడ్డులోని అంబటి సిల్క్స్‌లో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ప్రముఖ నటి తేజస్వి మదివాడ ప్రారంభించారు. అనంతరం అంబటి రామకృష్ణ మాట్లాడుతూ సంప్రదాయం, చక్కదనం మా విలువైన కస్టమర్ల అచంచలమైన నమ్మకానికి ప్రతీక అన్నారు. అత్యుత్తమంగా చేతితో నేసిన చీరలు, డిజైనర్ చీరలు, సాంప్రదాయ చీరలు, డిజైనర్ దుస్తులు మరియు అసాధారణమైన పనితనంకు ప్రతీకగా నిలిచింది అంబటి సిల్క్స్ అని తెలిపారు. శాశ్వత చక్కదనం, సాటిలేని నాణ్యతను కోరుకునే వారికి అమిత ఇష్టమైన సంస్థగా మారిందని తెలిపారు. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే సాంప్రదాయ నేత, ఉత్సాహభరితమైన డిజైన్లు, అద్భుతమైన కళాత్మకత అద్భుతమైన కలెక్షన్‌ను వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ప్రారంభించామని అన్నారు. విస్తృత శ్రేణి సాంప్రదాయ చీరలు, డిజైనర్ సూట్లు, లెహంగాలు, డిజైనర్ దుస్తులు కూడా అంబటి సిల్క్స్ అందుబాటులో ఉంచిందని తెలిపారు.

అరటికాయలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రంజాన్ నెల ఉపవాసాల సందర్భంగా శుక్రవారం మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఐద్వా ఆధ్వర్యంలో మతసామరస్యానికి ప్రతీకగా గ్రామంలో ఉన్న మసీదులో ఉపవాసం ఉన్న ముస్లింలకు ఐద్వా నాయకులు సోమోజు నాగమణి, దంతాల రాజేశ్వరి ఆధ్వర్యంలో అరటికాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వల్లి, షేక్ గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.



మానసిక ఒత్తిడిని అధిగమించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరిని వేధిస్తున్న ఏకైక సమస్య మానసిక ఒత్తిడి అని, దానిని అధిగమించినప్పుడు విజయాలు సాధించవచ్చని విశ్వ మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ రామారావు తెలిపారు. స్థానిక నిమ్రా నర్సింగ్ కళాశాలలో శుక్రవారం కమ్యూనిటీ మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నవారి నుంచి పెద్దవారి దాకా ప్రతి ఒక్కరినీ పీడిస్తున్న సమస్య మానసిక ఒత్తిడేనని అన్నారు. ఒత్తిడి వల్ల నాడీవ్యవస్థలోనూ, నరాల్లోనూ మార్పులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేశ్వరి, విశ్వ మహిళా మండలి ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కేశవ, కళాశాల సిబ్బంది అఖిల్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీ దినోత్సవం

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక కష్ణవేణి స్కూల్లో శుక్రవారం అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు పాఠశాల ఆవరణలో కోలాహలంగా, ఆటలాడుతూ గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు అటవీ దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు చింతలకాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. శుక్ర వారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని చింతల కాలనీలో నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం సంభవించిన అధిక వర్షాలకు కాలనీ మొత్తం జలమయం అయిన సందర్భంగా శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని చెప్పారు. చాలా ఏళ్ళ క్రితం కాలనీ నిర్మించి, సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేసినప్పటికి డ్రైనేజీ సౌకర్యం లేనందున ఎప్పుడు వర్షం వచ్చినా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రసాద్, నాయకులు గుళ్ళపల్లి వెంకటరత్నం, మరకాల రాము, మోటూరి చింతయ్య, ఆకుల రవి, బలగాని వెంకటేశ్వరరావు, మాజీ వార్డు కౌన్సిలర్ బల్లిపర రమేష్, నాయకులు కూరపాటి వెంకటరత్నం పాల్గొన్నారు.



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ఆహారంలో మార్పులు అవసరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఉత్తమ ఆకతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరమని న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో న్యూట్రిషన్‌పై అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజువారీ భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు, కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి అని తెలిపారు. సీజనల్ ఫ్లూ, అనారోగ్యాల నుండి రక్షించడంలో బాదం, సిట్రస్ పండ్లు, వెల్లుల్లి, ఆకుకూరలు సహాయపడతాయని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, క్రమం తప్పకుండా బాదం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందన్నారు. ఆహారంలో బాదంను చేర్చుకోవడం ఆరోగ్యంగా ఉండటానికి సరళమైన, ప్రభావవంతమైన మార్గంగా ఉందని తెలిపారు.

ఫిన్‌కార్ప్ ద్వారా వాహన రుణాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కన్స్యూమర్ అండ్ యంఎస్‌యం ఈ రుణాలపై దృష్టి సారించిన సైరస్ పూనావాలా గ్రూప్ ప్రమోట్ చేసిన పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్ (పీఎఫ్ఎల్), తమ వాణిజ్య వాహన (సివి) సెక్యూర్డ్ లోన్ వ్యాపారాన్ని ప్రారంభించిందని సంస్థ ఇంఛార్జి. పి.కుమార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సివి ఆపరేటర్లకు రవాణా సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా అవసరమైన లాజిస్టిక్స్ మరియు సరఫరా చైన్ రంగాలను బలోపేతం చేయడం ఈ కొత్త ఆఫర్ లక్ష్యం అని తెలిపారు. ఈ ఆవిష్కరణలో భాగంగా, దాని రిస్క్- ఫస్ట్ విధానంతో అనుసంధానించబడిన సాంకేతిక పరిష్కారాన్ని కూడా పరిచయం చేసింది అన్నారు.. ఇది కస్టమర్ల కు డాక్యుమెంటేషన్ ప్రక్రియను తగ్గించడంతో పాటుగా వేగవంతమైన టర్నరౌండ్ సమయం, సౌకర్యవంతమైన ఆన్బోర్డింగ్ అనుభవాన్ని అనుమతిస్తుందని తెలిపారు.